# కొంప

— వై. రాంబాబు, నాయు



ఇంకా చీకటి పడలేదు.

లోకంలో వెలు గింకా ఇంక లేదు. అయినా, భీముడి మనసు మాత్రం చీకటిగా ఉంది. చీకటి రాత్రి భయంకరమైన నిశ్శబ్దం అలముకున్నట్లుంది. ఎంతో చీకాగ్గా ఉంది.

ఎవరైనా కనిపిస్తే వాడి మెడలు వంచి నాలుగు గుద్దులు వేయాలనుంది.

ఓ సారి కళ్ళు మూసుకుని, మెడ నరాలు కళుక్కుమనేటట్టు తల అటూ ఇటూ తిప్పాడు. గోడకి జారగిల బడి శూన్యంలోకి చూస్తున్నాడు.

గంట క్రితం వెలిగించిన శవం తాలూకు మంట లింకా చల్లార లేదు. ఎర్రగా నాలుకలు చాపుతూ ఎగసి పడుతున్నాయి. చనిపోయిన వ్యక్తి తాలూకు మనుష్యులు అక్కడా అక్కడా కూచుని, ఆ కార్యక్రమం తొందరగా అయిపోతే బావుణ్ణని ఎదురు చూస్తున్నారు.

భీముడి మనసు ఆ మంటల్లో మండుతున్నట్లుంది. మనసులో రేగిన ఆ మంటని అతను అణచుకోలేకపోతున్నాడు.

ఇన్నాళ్ళూ ఏ బెంగా లేకుండా గడిచింది. ఎప్పుడూ లేనిది, ఎన్నడూ ఊహించనిది ఓ పెద్ద బెడద...ఇవాళ్టికివ్వాళ ముంచుకొచ్చింది. భీముడు లేచి నిలబడి, చేతి వేళ్ళు విరుచుకున్నాడు. పెద్దగా ఆవలిస్తూ, దొడ్డివైపు నడిచాడు. దూరంగా పొలం గట్ల కేసి చూస్తున్నాడు. గొంతెమ్మ వస్తున్న జాడ లేవీ కనిపించలేదు. పొద్దుటనగా చద్దన్నం పట్టుకుని పన్లో కెళ్ళింది. ఎందు కాలస్యమైందా అనుకున్నాడు భీముడు. చూసి చూసి విసుగు పుట్టింది.

'ఎదురు నూత్తే ఇంతేనె హే!' అనుకున్నాడు భీముడు.

దొడ్లో ఉ సిరి చెట్టుకింద కూచున్నాడు. అతని ఆలోచనలు పరి పరివిధాల పోతున్నాయి.

నిండా పట్టించిన వాడు నిలువునా రోడ్డు కొలిచినట్టు, మతి స్థిమితం లేనివాడు మాట్లాడిన ట్టు, అకస్మాత్తుగా లాటరీ తగిలిన వాడు ఆ సంగతెలా చెప్పాలో తెలీక తికమక పడినట్టు...ఆ నిమిషంలో భీముడి మనస్సు, మెదడు అస్తవ్యస్త గా ఉన్నాయి.

మనిషి పుడుతూనే ఏడుస్తున్నాడు. అసలు ఒంటిమీద అచ్ఛాదనే లేకుండా పుడుతున్నాడు. ఒంటరిగా పుడుతున్నాడు. ఆకలితో పుడుతున్నా డు. ఆకలి తీర్చుకోవడం కోసం ఆరాటం. కడుపు నింపుకోవడం కోసం పోరాటం. ఆ తరవాత ఒంటి కి బట్ట కావాలనీ, బతకడానికి నీడ కావాలనీ, తోడు కావాలనీ తహతహ లాడుతున్నాడు.

తను పుట్టగానే తల్లి పోయింది. కొన్నాళ్ళకి తండ్రి తెగ తాగి, కన్ను మూశాడు. గాలికి పెరిగినట్టు పెరిగాడు తను.

అందరి దయా దాక్షిణ్యాలమీదా ఆధారపడి పెరిగాడు- వయస్సొచ్చేసరికి బతుకుదెరువు తెలుసుకుని.

కామందుల ఇంట్లో చాకిరీ చేస్తూ ఒకింటివా డయ్యాడు. తన తల్లీ, దండ్రీ మిగిల్చి పోయిన గుడి సెనీ బాగు చేసుకుని, అందులో కాపరం పెట్టాడు.

తండ్రి తన కప్పగించిన ఆ స్తి అదొక్కటే పూరి గుడి సె. ఆ గుడి సెలోనే అతను గొంతెమ్మతో ఆనందాలు పండించుకుంటున్నాడు. కామందు పొలంలో వాళ్ళిద్దరూ కష్టపడి పని చేస్తారు. ఏడాది కి కొలబత్తెంగా ఇచ్చిన గింజల్తోనే కాలం గడుపుతా రు. ఊళ్ళో పంచాయతీ బోర్డుంది. దానికి కొత్తగా ఎన్నిక లయ్యాయి. ఎనికల్లో రెండు వర్గాలూ అధికారం కోసం హెూరా హెూరీ పోరాటం జరి పాయి. పాత సర్పంచ్‌కి కొంతమంది పట్టుబట్టి పట్టం కట్టారు. ఆయన పేరు కాంతారావు.

అవాళ ఉదయం సర్పంచ్ కాంతారావు అభ్యు దయ కార్యక్రమాల అమలులో భాగంగా అనాదిగా స్మశానంలో గుడి సేసుకొని కాపరం ఉంటున్న పదకొండు మందికి నోటీసులు పంపించాడు. స్మశానంలో గుడి సెలు ప్రజలకి ఆటంకంగా ఉన్న యనీ, పది రోజుల్లో వాటిని తీ సేయాలని ఉత్త ర్వు.

సర్పంచ్‌గారి నోటీసు వివరం తెలుసుకుని భీముడి గుండె దడ దడ లాడింది.

ఇప్పుడు తన కేది దారి? గుడి సె పీకే స్తే ఎక్కడికి పోతాడు? ఎవరి పొలంలో కొంప వేసు కుంటే ఎవ రూరుకుంటారు?

ఉదయం నించి భీముడికి ఇదే ఆలోచన. ఇదే సమస్య. అ దో బెడదగా తయారైంది.

అతనికి పంచాయతీ సర్పంచ్‌మీద కోపం వచ్చింది. చచ్చి పోయిన తండ్రి మీద కోపం వచ్చింది.

'నా కర్మ కాలి ఈ గుడి సెలో పుట్టాను. కలిగినో ళ్ళింట్లో పుడితే ఏ బాదా లేకపోను' అనుకున్నాడు భీముడు.

అతని సమస్యకి పరిష్కారమార్గం కనిపించలే దు. తన తండ్రి, తన తాత ఇదే స్మశానంలో, ఇదే గుడి సెలో ఏళ్ళు గడిపారు. ఇన్నాళ్ళూ లేనిది, ఇవాళ పంచాయతీ బోర్డుకు ఈ అధికారం ఎలా వచ్చిందో వాడికి అర్థం కాలేదు.

అతను దరిద్రంలో పుట్టాడు. దరిద్రం ఒక మహా సముద్రం. దానికి అంతూ దరీ లేదు. ఎంత ఈదినా ఒడ్డు దొరకదు. లోతు తెలీదు. ఎప్పుడు ఉప్పెన వస్తుందో తెలీదు. ఆ సముద్రం అట్టడు గున విలువైన రత్నాలూ, ముత్యాలూ దొరుకుతా యని ఆశ ఉంటుంది. అయినా, ఈదులాట, వెతుకులాటలో నిరాశా, నిస్పృహ తప్పవు.

కామందుల మేడ చూ సినప్పుడు భీముడి మనస్సు కళుక్కుమంటుంది. అందమైన ఆ రాజ భవనంతో తన పూరి కొంపను పోల్చుకుంటాడు. ఏ నాడైనా తాను అటువంటి పెద్ద భవంతిలో నివ సించగలనా అనుకుంటాడు. ఖరీదైన బట్ట లతో గర్వంగా, పోగ్గా, నవ్వుతూ తిరిగే గొప్పవాళ్ళని ఎంతో ఆశగా, మెరి సే కళ్ళతో చూస్తున్నప్పుడు అతనిలో సిగ్గు, భయం, జాలి, అసంతృప్తి మిశ్రమంగా కదులుతాయి. పట్టు చీరల రెపరెప ల్లో, సంతృప్తి నిండిన కళ్ళతో హుందాగా నడిచిపో యే అయినింటి ఆడబడుచులను చూ సి భీము డు ఉక్కిరి బిక్కిరి అయిపోతాడు. కామందులు వారింటి యజమానురాలితో గొంతెమ్మను పోల్చుకు న్నప్పుడు అతనికి అంతులేని నిరాశ కలుగు తుంది.

ఎప్పుడొచ్చాడో తెలీదు-ఏనాది రాముడు తన వంక చూస్తూ కూర్చున్నాడు.

"ఏం బాయీ! ఏంటి ఆలోసన!" అనడిగాడు రాముడు.


ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతున్న భీము డు వెంటనే సమాధానం చెప్పడానికి ఉక్కిరి బిక్కి రయ్యాడు. తలెత్తి చూశాడు. చిరిగిన నిక్కరుతో, పీలికల్లాంటి బనియనుతో దృఢంగా ఉన్న రాము డిని చూశాడు. రాముడు కష్టపడి పనిచేస్తాడు. పొలం గట్లలో ఎలకల్ని పడతాడు. పొలాల్లో దొరికే పిట్టల్ని, కొంగల్ని అతి లాఘవంగా పట్టుకొని, వాటిని భోజనప్రియులకు ఎక్కువ ధరకు అమ్ము తుంటాడు. నాగుపాములను పట్టుకోవడంలోనూ, ఆడించడంలోనూ రాముడికి ఆ ఊర్లో మంచి పేరు. ఏ పనీ లేని రోజున మురుక్కాలవల్లోనూ, బోదుల్లోనూ దొరికే చిన్న చిన్న చేపలను పట్టి, నల్లచేపలంటే ఇష్టపడేవారికి అమ్ముతాడు. కప్ప లు దొరికే రోజుల్లో వాటిని పట్టుకుని ఎక్స్‌పోర్టు చే సేవారికి అమ్ముతాడు. ఎంత కష్టపడ్డా రాముడి సంపాదన ఆ రోజుతోనే సరి!


"మందగ్గర డబ్బులు మిగలకూడదు, బాయీ! మరందుకే గౌర్నమెంటు రంబు అమ్ముతుంది. పది రూపాయ ల్దేసుకున్నా నిసా రాదు. సుక్క సారా పనికి రాదంట! ఇదెంత తాగినా ఇంతే!" అంటాడు రాముడు. పది చేతులతో సంపాదించి నా, రాముడికి మరునాటికి మళ్ళీ భుజానికి వేట సరంజామాతప్పదు. అతగాడికి అమాయకురాలైన అనవర్తి పెళ్ళాం. ఇద్దరు కొడుకులు. ఒళ్ళు దాచుకోకుండా ఎండనక, వాననక కష్టపడి పనిచే సే రాముడు ఎంతో ఆరోగ్యంగా ఉంటాడు.

'ఈడికి సుకపడే యోగం లేదు- సిరిగిన బట్టే యాడికి శాపం' అనుకున్నాడు భీముడు.

"ఊరంతా సేనా గగ్గోలుగా ఉంది" అన్నాడు రాముడు.

భీముడి దగ్గర ప్రశ్నల్లేవు. రాముడు చెబు తుంటే వింటున్నాడు.



"కొత్త పె "సిరెంటుకు మనం ఓటెయ్యలేదని ఆడు మనమీద పగబట్టేడు-మనల్ని సర్వనాననం సే సేద్దారని ఆ డీ రకంగా తయారయ్యేడు."

తన మట్టి బుర్రకు ఇంతకూడా అర్థంకాలేదు. ఎలెక్షన్ సమయంలో తన కామందు మాట కాదని, కాంతారావుకు కాకుండా పాపయ్య పంతులుకు తామంతా ఓట్లేశారు. పాపయ్య పంతులు నెగ్గుతా డనే అందరూ అనుకున్నారు. కాంతారావు వర్గం ఏ పన్నాగం పన్నారో ఏమో తెలీదుగానీ, పాపయ్య పంతులుకు పరాజయం తప్పలేదు. ఎన్నికలై ఎనిమిది రోజులు కాకుండానే కాంతారావు కక్షసా ధింపు చర్యలు ప్రారంభించాడు.

నంగతి వివరంగా తెలియగానే భీముడు నిలు వెల్ల ఒణికిపోయాడు. ఎవరూ చూడకుండా ఓటే స్తే ఇంతవని జరుగుతుందని అత ననుకోలేదు. ఓటనేది వ్యక్తిగతంగా మనిషి తనకు గల ఇష్టం ప్రకారం వే సే పవిత్రమైన హక్కు అని పెద్ద లెవరో చెబితే భీముడు పాపం...నిజం అనుకున్నా డు. పెద్దల మాటల్లో ఎన్ని అర్థాలు దాగి ఉంటా యో అతనికి తెలీదు. ఈ దేశంలో వ్యక్తిగత స్వేచ్ఛకు ఎన్ని అడ్డంకు లున్నాయో భీముడి కింకా అనుభవానికి రాలేదు. ఇరవై రెండేళ్ళ వయస్సులో వాడింకా ఏమీ నేర్చుకోలేదు. పనిచే యడం ఒక్కటే అతనికి తెలుసు. అది కామందుకు వంశ పారంపర్య హక్కుగల భూమై నా, ఆ భూమి పరాయిదనే భావన లేకుండా ఆ భూమిలో పంట పండాలనే గట్టి పట్టుదలతో చెమటోడుస్తూ పనిచేయడం ఒక్కటే అతనికి తెలుసు.

"అడ్డగాడిదా! పెళ్ళాన్ని ముందు కూకోబెట్టు కుని ఇకఇకలాడడం ఒక్కటే నేర్చుకున్నావురా! మురుక్కో బెనకాల సెక్కకి దోవ(ట్టింది-నూ సే వం(ట్రా!" అని కామందు కళ్ళెర్రజే స్తే, నిలువునా ఒణికిపోవడం అతనికి తెలుసు.

దాళవా పంట సమయంలో నీ రందక రైతు లంతా ఇబ్బంది పడుతూంటే...రాత్రంతా మేలు కుని, బోదికి ఎవరూ అడ్డేయకుండా చూసు కుంటూ, పంటకాలవ దగ్గర నించి పర్రమీద తన కామందుల మకాం వరకు రుద్రుడిలా కాపలాకా స్తూ నీరు కట్టడం అతనికి తెలుసు.

ఆ రోజు ఉదయం పంచాయతీ వారు నోటీసు లు పంపారని కామందుకు విన్నవించుకుంటే, విషపు చూపులు చూస్తూ ఫకాళించి నవ్వేడు కామందు. ఆ నవ్వు సహజమైనదేనని అప్పుడు అనుకున్నాడు కాని, ఆ నవ్వు వెనక ఇన్ని అర్థా లున్నాయని ఇప్పుడిప్పుడే అర్థమౌతోంది. ఇన్నా ళ్ళూ విశ్వాసపాత్రంగా, ఒళ్ళు దాచుకోకుండా కామందు దగ్గర తను పనిచేశాడు. కష్టం వచ్చిందని కన్నీళ్ళు పెట్టుకుంటే కామందు కక్ష తీర్చుకునే ధోరణిలో కనిపించాడు. భీముడికి ఊపిరాడలేదు. ఒక వేళ కామందు తననీ, తన పెళ్ళాన్నీ పనిలోంచి తీ సే స్తే...భీముడికి కళ్ళు చీకట్లు కమ్మేయి.

"పాపయ్య పంతులు దగ్గర కెల్దారి" అన్నాడు రాముడు.

ఆ మాటలు భీముడి చెవిలోపడ్డాయి. అయినా అతనిలో చలనం కలగలేదు.

అలికిడైతే తలెత్తి చూశాడు. గొంతెమ్మ ఎదురు గా నిలబడుంది. అప్పటికి వెలుగు పూర్తిగా మా"సి పోయింది. శవ దహనంకోసం ఇంత సేపూ పడిగా పులు పడి ఉన్న వాళ్ళు వెళ్ళిపోయి ఉండాలి.

"మాబా(! నాల్రోజుల్దాకా కావందు ఎవరినీ పని లోకి రావొద్దన్నాడు" అంది గొంతెమ్మ.

భీముడికి అంతా అర్థమైనట్టుంది. దట్టమైన చీకటి చుట్టూ పేరుకుని, తన చుట్టూ ఇటుక గోడలు కడుతున్నట్లుగా అతనికి అనిపిస్తోంది.

కామందు కోరితే, తాను తన ఇష్టాన్ని చంపుకో వాలి. తన స్వేచ్ఛను చంపుకోవాలి. అతను చెప్పినట్టల్లా తాను ఆడాలి. అతను నిర్దేశించిన వ్యక్తికే తాను ఓటెయ్యాలి. అతడు శా "సి స్తే, తాను కూడనిపనైనా చేయాలి. భీముడికి ప్రజాస్వా మ్యం అంటే అర్థం తెలీదు. నియంతృత్వం అంటే కూడా ఏమిటో తెలీదు. వాళ్ళలా కూచుని ఉండగానే పాపయ్య పంతులు వచ్చాడు.

"జరిగిందంతా నాకు తెలుసునోయ్! ఇంకా మనూళ్ళో చాలా మంచి పనులు జరగాలి" అత ను నేల మీద మట్టి దులువుకుని కూర్చున్నాడు.

పంతులును చూస్తూనే భీముడు, రాముడు, గొంతెమ్మ చేతులు కట్టుకుని దూరంగా నిలబడ్డా రు.

"మా తవ( దగ్గిరికి వొద్దారని అనుకుంకున్నా వండి" అన్నాడు రాముడు.

పంతులు గట్టిగా నవ్వాడు. "మీ రొస్తారని నాకు తెలుసు. అయినా, మీ రొ స్తే- ఆ సంగతి కాంతారా వుకి, కామందుకి తెలుస్తుంది. అది తెలీకూడదు. అందుకని నేనే వచ్చా" అన్నాడు పంతులు మధ్యమధ్యలో తన సహజమైన నవ్వుని కలబోస్తూ. "వాడి బాబు సొమ్మనుకున్నారేమో! ఇన్నాళ్ళ నించి, ఇన్నేళ్ళనించి మీ రిక్కడ కాపరం ఉంటు న్నారు. కాదనడానికి గవర్నమెంటుకి కూడా దమ్ముల్లేవు. నే నో మంచి ప్లాను వేశాను. వాళ్ళు దెబ్బతో దారికి రావడం ఖాయం" అంటూ పంతు లు చెప్పడం ప్రారంభించాడు.

నిరుపేదలకోసం, నిర్భాగ్యులకోసం ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు రూపొందించిందనీ, దేశంలో కూడూ గూడూ లేని దురదృష్టవంతుల జీవితాల్లో వెలుగు రేఖలు ఉదయింపజేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని రేడియోలో విని, అందరూ చెబుతూంటే నమ్మకం ఏర్పరుచుకున్నాడు భీము డు. ఇన్నేళ్ళుగా ప్రభుత్వం ఏంచే "సినా, తన చేతికందిందిమాత్రం శూన్యం. అలా అని భీముడు నిరాశ పెంచుకోలేదు. నిండు విశ్వాసంతో, ఆశతో ఉన్నాడు. కాని- ప్రస్తుతం జరుగుతున్న దేవిటి?

ఈ లోగా మిగతా వాళ్ళుకూడా అక్కడికి చేరు కున్నారు. అందరూ ఓటు హక్కున్న వాళ్ళే అయి నా, తెల్లారిలే స్తే బతుకు దెరువుకోసం వెతుక్కోవ ల "సిన వాళ్ళు. ఆ పదకొం డిళ్ళలోనూ మొత్తం ఇరవై నాలుగు ఓట్లున్నాయి.

సర్పంచ్‌కి సుమారు ఇరవైరెం డెకరాల కొబ్బరి తోట, పదెకరాల మాగాణి ఉంది. ఆ ఊళ్ళో అంతవరకూ ఇళ్ళ స్థలాలకోసం నిరుపేదలకు ఒక్క సెంటు భూమి కూడా పంచి ఇవ్వలేదు. స్మశానం ఖాళీ చేయమని నోటీ "సిచ్చిన సర్పంచ్ గారి[illegible] కరాల కొబ్బరి తోటగాని, మూ డెకరాల మాగాణి గాని-ఏదో ఒకటి-ఇళ్ళ స్థలాలు లేని నిరు పేదలకు పంచి ఇమ్మని, కొబ్బరితోటైతే కొంపలు కట్టుకోవడానికి మరీ అనుకూలంగా ఉంటుందనీ ప్రభుత్వాన్ని కోరుతూ పంతులు ఆ పదకొండిళ్ళ వాళ్ళచేత దరఖాస్తు పెట్టించాడు.

వర్షాకాలం గనుక-ఈ మూ డు నెలలు తమ మీద కనికరించవల "సిందని పంచాయితీ బోర్డు కు ఒక విన్నపం రాయించి, నంతకాలు పెట్టించా డు.

మరునాడు కాగితాలు తమ చిరునామాలు వెదు క్కుంటూ బయలుదేరాయి. పంతులు ప్లాన్ ప్రకా రం మరునాటి ఉదయం భీముడు కామందు కాళ్ళమీద పడిపోయాడు-తప్పులేవైనా ఉంటే, కామందు కా "సి కడుపులో పెట్టుకోవాలని. గొంతె మ్మ బుడిబుడి దుఃఖాలు తీ "సింది. కామందు, కాంతారావు కోరమీసాలు మెలే "సి, నవ్వుకున్నారు.

భీముడు, గొంతెమ్మ, రాముడు స్మశానంలో కాప రం ఉన్నా, ఊరు విడిచిపోయినా ప్రస్తుతానికి పాప య్య పంతులుకు ఒక్కటే! (మళ్ళీ ఎలెక్షన్ ఎప్పుడొ స్తుందో-ఎవరెలా ఉంటారో-)

అయితే, పంచాయితీ ఎన్నికల్లో తనను ఓడి ంచినందుకు సర్పంచ్ కొంప ముంచాలి. ఆ విధంగా అనాదిగా స్మశానంలో ఉంటున్న వారి కొంపలు ముంచాలని ప్లాన్ వే "సిన కాంతారావు కొంప ముంచాలని పంతులు పగబట్టాడు.

కొంప నిలబెట్టుకోవాలని భీముడి ఆరాటం.

కొంప తీయించాలని కాంతారావు పట్టుదల.

అవతలివాడి కొంపముంచాలని పంతులు ప్రతీకారం.

మరి ఎవరి కొంప నిలబడుతుందో...

ఎవరికొంప మునుగుతుందో!!! ●

